# సీఎం కేసీఆర్ సభకు తరలిన జనం



ధర్మారం నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులు

- గ్రామాల నుంచి ఉత్సాహంగా తరలిన గులాబీ శ్రేణులు
- సీఎం ప్రసంగం వినేందుకు ఆసక్తి

ధర్మారం, నవంబర్ 2: ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో గురువారం నిర్వహించిన సీఎం కేసీఆర్ సభకు మండలం నుంచి పెద్దసంఖ్యలో జనం తరలివెళ్లారు. ధర్మపురి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో సుమారు 8 వేల మందికి పైగా జనంతో పాటు బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ధర్మపురికి తరలి వెళ్లిన వారిలో ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ, జడ్పీటీసీ పూస్కూరు పద్మజ, ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ చైర్మన్ చొప్పరి చంద్రయ్య,వైస్ ఎంపీపీ మేడవేని తిరుపతి, సర్పంచులు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జితేందర్ రావు, మిట్ట తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్, జిల్లా, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండీ సలామొద్దీన్, ఎండీ రఫి, ఆర్‌బీఎస్ మండల కో ఆర్డినేటర్ పాకాల రాజయ్య, జిల్లా సభ్యులు పూస్కూరు రామారావు,ఎగ్గెల స్వామి, అనుబంధ విభాగాల అధ్యక్షులు గుజ్జేటి కనకలక్ష్మి, మంద శ్రీనివాస్, దేవి నళినీకాంత్, దేవి వంశీకృష్ణ, భారత స్వామి,అజ్మీరా మల్లేశం నాయక్, ఎండీ హఫీజ్, రేగుల జితేందర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ కోఆర్డినేటర్ సల్వాజీ మాధవరావు, పార్టీ ప్రత్యేక కోఆర్డినేటర్లు గాగి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జాడి రాజయ్య, ఆకారి సత్యం ఉన్నారు.

## సినీ కవి తిరునగరి శరత్ చంద్రకు ఓయూ డాక్టరేట్



డాక్టరేట్ పట్టా అందుకుంటున్న శరత్‌చంద్ర

కోరుట్ల, నవంబర్ 2: పట్టణానికి చెందిన సినీ గేయ రచయిత తిరునగరి శరత్ చంద్ర ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య సూర్య ధనుంజయ్ పర్యవేక్షణలో 'దాశరథి సినిమా పాటల్లో కవితాత్మకత' అనే అంశంపై పరిశోధన చేసిన శరత్‌చంద్ర, అక్టోబర్ 31న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో భాగంగా పద్మశ్రీ అవార్డు గ్రహీత శంతన్ నారాయణ, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉప కులపతి రవీందర్ చేతుల మీదుగా పట్టాను అందుకున్నారు. కవిగా రెండు కవితా సంపుటాలు ప్రచురించి, సుమారు 50కి పైగా సినిమా పాటలు రాసిన శరత్‌చంద్ర డాక్టరేట్ పట్టా సాధించడంపై తెలంగాణ సాహితీ మిత్రులు అభినందనలు తెలిపారు.

## అంజన్నను దర్శించుకున్న పీఠాధిపతి



ఆలయంలో విజయవాడకు చెందిన హనుమాన్ దీక్ష పీఠాధిపతి దుర్గాప్రసాద్

మల్యాల, నవంబర్ 2: కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి సన్నిధిలో విజయవాడకు చెందిన హనుమాన్ దీక్షాపీఠాధిపతి దుర్గాప్రసాద్ ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకొన్నారు. 2024 జనవరి 21న కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం కార్యక్రమాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం వారి సహకారంతో చేపడుతున్నామని, ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు పలు ఆలయాలను దర్శించుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు ఆయనకు స్వాగతం పలుకడంతో పాటు స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, తదితరులున్నారు.

## కల్లోలిత పల్లెల్లో కేంద్ర బలగాల కవాతు

వీర్నపల్లి, నవంబర్ 2: రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కల్లోలిత పల్లెల్లో కేంద్ర సాయుధ బలగాలు గురువారం కవాతు నిర్వహించాయి. సీఐ శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలకేంద్రంతోపాటు గర్జనపల్లి, రంగంపేటలో ప్రధాన వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఇక్కడ ఎస్ఐ నవత, హెడ్ కానిస్టేబుల్ బాబు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 11 మందికి ఏడాది జైలు శిక్ష

గాంధీ చౌక్, నవంబర్ 2: ప్రభుత్వ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన 11 మందికి సంవత్సరం జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.3వేల జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ గురువారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు .. 2015 మార్చి 19న కోనరావుపేట మండలం నిమ్మపల్లికి చెందిన ఉప్పర కులస్తులు తమకు మాల కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని మండల రెవెన్యూ కార్యాలయంలోకి ప్రవేశించి ఫర్నీచర్ ధ్వంసం చేశారు. ఈ ఘటనపై అప్పటి మండల రెవెన్యూ అధికారి నాగరాజమ్మ కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేసి నిందితులు జవ్వాజి విమల, కమ్మరి చంద్రకళ, మ్యాదరి దేవయ్య, బండ రాజయ్య, బండ సత్తయ్య, పూజం రాజయ్య, కొడిపాల గంగాదర్, పూజం లింబయ్య, రెడ్డిమల్ల లచ్చయ్య, మ్యాదరి మధుకర్, జవ్వాజి గంగాధర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణాధికారి మాలకొండ రాయుడు కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున చెలుమల సందీప్ వాదించగా కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రీకాంత్ ఆధ్వర్యంలో కానిస్టేబుల్ మోహన్ నాయక్ తొమ్మిది మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితులకు శిక్ష విధించారు.



మల్యాల: ముత్యంపేటలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా సహకార అధికారి

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మల్యాల, నవంబర్ 2: ముత్యంపేట గ్రామంలో సివిల్ సప్లయ్ అధికారులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ, రైతులు తమ వరిధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు నాణ్యతా ప్రమాణాల మేరకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ. 2203, కామన్‌గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ.2183 మద్దతు ధరను చెల్లిస్తున్నదన్నారు. కేంద్ర నిర్వాహకులకు సైతం వరుస క్రమంలో రైతుల ధాన్యాన్ని తూకం వేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో అధికారి అశోక్‌కుమార్, సహకార సంఘ సీఈవో గోవర్ధన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, నవంబర్ 2: మండలకేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి సత్యనారాయణ గురువారం ప్రారంభించారు. గంగారాంతండా, సూరంపేట, కోనాపూర్ గ్రామాల్లో సెర్ప్ ఆధ్వర్యంలో కేంద్రాలను ఆయా గ్రామాల అధికారులు ప్రారంభించారు. కార్యక్రమంలో సెర్ప్ సీసీ వీరకుమార్, ఏఈవో శ్రీనివాస్, గ్రీష్మ, అశోక్ కుమార్, సీఈవో ఒడ్నాల గంగాధర్ పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన వంటకాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ రామకృష్ణ

## ఎస్సారార్‌లో వంటకాల ప్రదర్శన

కమాన్‌చౌరస్తా, నవంబర్ 2: నగరంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సూక్ష్మ జీవ శాస్త్రం, జీవ సాంకేతిక శాస్త్ర శాఖల ఆధ్వర్యంలో ఫెర్మెంటిల్ సీఎస్ స్టాల్స్ పేరిట పులిసిన పిండితో తయారు చేసిన వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ విద్యార్థులు తయారు చేసిన ఆహార పదార్థాల రుచి చూసి అభినందించారు. అలాగే, హెచ్‌వోడీలు డాక్టర్ ముత్తన్న, డాక్టర్ కిశోర్‌ను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మృదుల, లత, డాక్టర్ మహేశ్, రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం

సిరిసిల్ల రూరల్, నవంబర్ 2: తంగళ్లపల్లి మండల కేంద్రంలోని చారిత్రకమైన శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి సిరిసిల్ల సెస్ చైర్మన్ చిక్కాల రామారావు గురువారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా సెస్ చైర్మన్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, మాజీ మండలాధ్యక్షుడు అంకారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అయిలాపూర్‌లో ఓటర్ అవగాహన సదస్సు



ఓటరు అవగాహన ర్యాలీలో పాల్గొన్న అధికారులు, మహిళలు

కోరుట్ల రూరల్, నవంబర్ 2: అయిలాపూర్ గ్రామంలో మహిళలకు ఓటరు అవగాహన సదస్సును జిల్లా నోడల్ అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా ఓటువేయాలన్నారు. అనంతరం గ్రామంలో మహిళలతో కలిసి ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ మెంబర్ శ్రీనివాస్, ఏపీఎం శంకర్, పంచాయతీ కార్యదర్శి నవీన్, వీవోఏలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మారుతీనగర్, నవంబర్ 2 : పట్టణంలోని శివాజీనగర్ ప్రాంతానికి చెందిన చిలుక వినోద్ అనే యువకుడు గుండెపోటుతో మృతిచెందాడు. గురువారం మార్కండేయ దేవాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన సుస్మా ఎస్టేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ రుద్ర శంకర్ అతడి కుటుంబానికి రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆర్థిక సహాయాన్ని అందజేసిన రుద్ర శంకర్‌ను పద్మశాలీ పట్టణాధ్యక్షుడు ద్యావనపెల్లి రాజారాం, సంఘ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సేవా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## తాటపల్లిలో పశువులకు టీకాలు



టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేస్తున్న నరేశ్

జగిత్యాల రూరల్, నవంబర్ 2: తాటిపల్లి గ్రామంలో గురువారం నిర్వహిస్తున్న గొర్రెలు, మేకలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకుడు డాక్టర్ బోనగిరి నరేశ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి నరేశ్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, నాగేందర్, రాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాన్ని ఆపాలని ఫిర్యాదు

సారంగాపూర్, నవంబర్ 2: కోనాపూర్ గ్రామ శివారులోని కాలువ పక్కన భూమిని ఆక్రమించుకుని ఇల్లు నిర్మాణం చేస్తున్నారని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం పెంబట్ల గ్రామానికి చెందిన మీ సాల సాయిలు ఎంపీడీవోకు ఫిర్యాదు చేశాడు. పెంబట్ల, కోనాపూర్, గుల్లపేట గ్రామాల రైతులకు ఈ కాలువ ద్వారా సాగునీరు అందుతుందని, కాలువ పక్కన స్థలాన్ని ఆక్రమించి ఇల్లు కడుతున్నారని, స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రంలో పేర్కొన్నారు.